

నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
సోమవారం | 22 | జనవరి | 2024 | పేజీలు : 8





# అదిగో అయోధ్య

నమో రామం

నేడు అయోధ్యలో

బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ

ఇంటింటికి చేరిన రామయ్య అక్షింతలు,

కాషాయ జెండాలు జిల్లాలో

శోభాయాత్రలు, అన్నదాన కార్యక్రమాలు

ఎటూ చూసినా అయోధ్య హోర్డింగ్‌లే

దీపావళి జరుపుకునేందుకు

సిద్దమైన భక్త కోటి

అయోధ్యకు దక్షిణ మధ్య

ప్రత్యేక రైళ్లు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 21, మేజర్ న్యూస్: ఉమ్మడి వరంగల్ జిల్లా రామనామం జపిస్తోంది. పార్టీలు, కుల మతాలకు అతీతంగా రామ నామస్మరణ చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అయోధ్య రామ మందిరం హోర్డింగ్లే దర్శనమిస్తున్నాయి. ఏ ఇద్దరు కలిసినా వారి మధ్య బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపనపైనే చర్చ కొనసాగింది. అయో ధ్య మందిరంలో ఈ నెల 22న (నేడు) రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఇంటా దీపాలు వెలిగిం చడంతో పాటు ఇప్పటికే ఇంట్లోని పూజా మందిరంలో భద్రపరిచిన అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించేం దుకు సిద్ధం అయ్యారు. అయోధ్యలో బాల రాముడి పూజిత అక్షింతలు అయోధ్య తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఊరూరుకు ఇప్పటికే చేరాయి. ఇంటిపై కాషాయ జెండా ఎగరవేయడం, ప్రధాన ద్వారం ముందు శ్రీరామ తత్త్వం ఉట్టిపడేలా ముగ్గు వేయడం , శ్రీరాముని ప్రతిమను పూజించడం, శ్రీ రామ జయరామ జయ జయ రామ అనే జపాన్ని వీలై నంత ఎక్కువ సార్లు జపించాలంటూ నేడు భక్తులకు సూచి స్తున్నారు. ఐదు శతాబ్దాల కల ఆలయ రూపంలో సాక్షాత్కరించబోతుంది. శ్రీరామ జన్మభూమిలో నేడు(సోమవారం) బాల రాముడి మిగతా 2లో..


# మేడారంలో ముందస్తు మొక్కులు

భక్తులతో నిండిన అమ్మవారి గద్దెలు

అసౌకర్యాలతో భక్తులు ఇబ్బందులు

వాహనాల ట్రాఫిక్ జామ్

8లో



# పేదరిక నిర్మూలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

క్షేత్ర స్థాయిలో పథకాలు చేరవేసేందుకు

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కేంద్ర మంత్రి ఆర్కే సింగ్

జనగామ ప్రతినిధి జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య : పేదరిక నిర్మూలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్ కుమార్ సింగ్ అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర (విబిఎస్ వై) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు జనగామ జిల్లాలోని పెంబర్తి గ్రామంలో జరిగిన వీబీఎస్వై కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్ కుమార్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛంతో సాధర ఆహ్వానం పలికారు. అనంతరం మంత్రి ఆర్కే సింగ్ ప్రసంగిస్తూ...'కేంద్ర ప్రభుత్వం అట్టడుగు వర్గాల మిగతా 2లో..



# అదిగో అయోధ్య



మొదటి పేజీ తరువాయి..

విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహించనుండడంతో అంతటా పండుగ వాతావరణం నెలకొంది.

## శోభా యాత్రలు, అన్నదాన కార్యక్రమాలు

అయోధ్యలో సోమవారం (నేడు) విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగ నుండగా నేడు భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రతిష్ఠ జరిగే ముహూర్తంలోనే శోభాయాత్రలు, భజనలతో ప్రదర్శనలకు సిద్దమయ్యారు. అలాగే ఆలయాలు, ప్రధాన కూడళ్లలో, గ్రామాల్లో, కాలనీలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా అయోధ్యలో జరిగే మహత్తర కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తుల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లు సిద్దం చేశారు. ఇప్పటికే అయోధ్యలో బాల రాముడి పూజిత అక్షింతలు అయోధ్య తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఊరూరుకు చేరాయి.

## ఆలయాలు ముస్తాబు...

అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన సుముహూర్తం సమీపించగా వాడవాడ లా సందడి నెలకొంది. ఈ పవిత్ర ఘట్టాన్ని పురస్కరించుకుని స్థానిక ఆలయాలు శుభ్రం చేశారు. భక్తులు తమ ఇంటి గోడలపై జై శ్రీరాం అన్న నినాదాలు రాశారు. అలాగే ఇళ్ల పై కాషాయం జెండాలు కట్టారు. వీధులన్నీ కాషాయంగా మారాయి. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రామాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఆలయాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించగా అయోధ్యలో జరిగే కార్యక్రమాల వివరాలు ... ప్రత్యేకతలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సోమవారం (నేడు) రోజంతా ఆలయాల్లో నిరంతరాయంగా రామ నామ సంకీర్తనలు, ఆలయాలు, ఇళ్ల కు మామిడి తోరణాలు కట్టనుండగా పండుగ వాతావరణం ఉట్టిపడింది.

## భక్తి గీతాలు, నిష్టగా పూజలు...

సో మవారం ఇంట్లో పూజా క్రతువు ముగిసిన తరువాత ఇదే రోజు సాయంత్రం సమీపంలోని దేవాలయాలకు మూకుమ్మడిగా చేరుకుని భక్తి గీతాలు, భజనలు, రామ నామ స్మరణలతో హోరెత్తించాలనిభావిస్తున్నారు. ఆ మేరకు ఆయా దేవాలయాల నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొంత మంది భక్తులు రామ కోటి రాయడంలో బిజీగా మారిపోయారు. అయోధ్య రామ మందిరంలో రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు భక్తులు ప్రత్యేక దీక్షలు చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన దీక్షను ఆదర్శంగా తీసుకుని వారు కూడా స్వ చ్ఛ తీర్థ అభియాన్ పేరుతో పలు దేవాలయాలను శుభ్రం చేశారు. పార్టీలకు అతీతంగా నాయకులు, సామాన్య కార్యకర్తలు , భక్తులు వాట్సాప్ , ఫేస్ బుక్ రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తున్నారు. కొన్ని వ్యాపార సముదాయాలైతే ఏకంగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడం గమనార్హం.

## అయోధ్యకు దక్షిణా మధ్య ప్రత్యేక రైళ్లు...

అయోధ్య కు దక్షిణా మధ్య ప్రత్యేక రైళ్లు వేసింది. కాజీపేట నుంచి ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 28 వరకు వారంలో మూడు రోజులు నడుస్తాయి . సాయంత్రం కాజీపేట జంక్షన్ నుంచి 6.20 నిమిషాలకు బయలుదేరుతుంది. ఇదే రైలు అయోధ్య ధాం జంక్షన్ నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు బయలు దేరి మరుసటి రోజు రాత్రి 9 గంటలకు కాజీపేట జంక్షన్ కు చేరుకుంటుంది బిజేపి నేతలు తెలిపారు.








# పేదరిక నిర్మూలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..


ప్రజలకు 3 కోట్ల ఇళ్లను నిర్మించింది. అర్హులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద చికిత్స పొందే వారికి 5 లక్షల వరకు చెల్లిస్తోంది. ప్రతి ఇంటికి నల్లాల ద్వారా మంచి నీటిని అందిస్తోంది. 2 కోట్ల 36 లక్షల విద్యుత్ కనెక్షన్లు అందించింది. పీఎం ముద్ర యోజన పథకం కింద ఎటువంటి పూచీకత్తు లేకుండా ప్రతి ఒక్కరికీ జీవనోపాధి కల్పించే లక్ష్యంగా రుణాలను అందిస్తోంది. పీఎం స్వనిధి యోజన కింద చిరువ్యాపారులకు, అలాగే స్టాండ్ అప్ ఇండియా కింద ప్రతి మహిళకు రుణాలను మంజూరు చేస్తోంది. గత పదేళ్ళలో 24 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించింది. ప్రపంచంలోనే ఆర్థిక వ్యవస్థలో 10వ స్థానం నుంచి 5వ స్థానానికి చేరుకున్నాౕ. రానున్న కాలంలో 3వ ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందని ఆయన తెలిపారు.' అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వయం






సహాయక బృందాల లబ్ధిదారులకు యూనియన్ బ్యాంక్ వారి 3 కోట్ల రుణాల చెక్కును అందించారు. అలాగే మహాలక్ష్మి అండ్ దివ్య జ్యోతి సమాఖ్య కింద ఎస్బిఐ వారి 2 కోట్ల 50 లక్షల చెక్కును అందించారు. ముద్ర లోన్ కింద 40 లక్షల చెక్కును లబ్ధిదారునికి అందించారు.ఉజ్జ్వల పథకం కింద అర్హులకు గ్యాస్ కనెక్షన్ లను అందించారు.అదే విధంగా అందరిచేత వికసిత భారత్ సంకల్పాన్ని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వరంగల్ నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో మై భారత్ రిజిస్ట్రేషన్లను చేపట్టారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా రూపొందించిన క్యాలెండర్లను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సీ హెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, జిల్లా ప్రభరి ఆర్కే జీనా, యూబీఐ డీజీఎం సత్యనారాయణ, యూబీఐ ఏజీఎం ఎన్. శ్రీనివాస్, బీఅర్. నాయుడు, యూబీఐ జనగామ సీఎం చంద్రశేఖర్, కేంద్ర సమాచార అధికారి శ్రీధర్ సూరునేని, ఎన్‌వైకే అధికారి అన్వేష్ చింతల, సర్పంచ్ అంబాల ఆంజనేయులు, ఎంపీటీసీ రవి, జడ్పీటీసీ దీపికా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, డీసీఎస్వో రోజా రాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## జామ మజీద్ కమిటీ అధ్యక్షుడిగా గయాస్ ఖాన్



మహాదేవపూర్, జనవరి 21. మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని జామా మస్జిద్ లో శుక్రవారం ముస్లిం పెద్దలు సమావేశమై జామా మస్జిద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా గయాస్ ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మహమ్మద్ తాజొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ సలావుద్దీన్, కోశాధికారిగా మాజీద్,కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ సలీం, మహమ్మద్ కలీం, సయ్యద్ ఖదీర్, ఎండి ముతహార్ ఖాన్, సాదిక్ ఖాన్, సయ్యద్ ఖదీర్, చాంద్ అహ్మద్ ఖాన్, ముజాహిద్ ఖాన్, సయ్యద్ ఖాసిం, మీర్జా సజ్జాద్ బేగ్, మొహమ్మద్ ముంతాజ్, మీర్జా మిన్హాజ్ అహమ్మద్ బేగ్,మసూద్ ఖాన్, అయిబొద్దీ న్, సలహాదారులుగా శాహినుల్లా ఖాన్,ఎం డి మహమూద్ ఖాన్, మహమ్మద్ రఫీ, ఎండి మహబూబ్, ఎండి మాజహర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం అధ్యక్షుడు గాయాస్ ఖాన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మస్జిద్ అభివృద్ధి కొరకు పాటుపడుతూ, కమిటీ సభ్యుల ఆలోచనల మేరకు అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా తెల శ్రీకాంత్



వేలేరు.. జనవరి 21 సూర్య న్యూస్: మండల ఇన్చార్జి మల్కి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లికుదుర్ల గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షున్ని తెల శ్రీకాంత్‌ను నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులు కమ్మగొని ప్రభాకర్ గ్రామ కమిటీలో ఉపాధ్యక్షుడు కొచ్చర్ల ప్రవీణ్ ,ప్రధాన కార్యదర్శి కత్తి సుధాకర్ , సంయుక్త కార్యదర్శి , గురియాల రమణారెడ్డియూత్ అధ్యక్షుడిగా మోడం శశికుమార్, ఉపాధ్యక్షుడు రేసు మహేందర్ ప్రధాన కార్యదర్శి తెల రజనీకాంత్, మహిళ అధ్యక్షురాలుగా నార్ల గిరి స్వాతి, మహిళా ప్రధాన కార్యదర్శి కుంట స్వరూప, బీసీ సెల్ అధ్యక్షుడిగా బొజ్జ ప్రవీణ్ కుమార్ యాదవ్మైనార్టీ అధ్యక్షుడిగా ఎండి సుకూర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బట్టు అంజయ్య, ఉపాధ్యక్షుడు యాదగిరి, కార్మిక విభాగం మేక రమేష్,లు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవేందర్ రెడ్డి ,రమేష్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, బాపిరెడ్డి, రామలింగం, నార్ల గిరి ప్రవీణ్ కుమార్, సంపత్, గిరిబాబు, బొజ్జ అశోక్, కుంట రాజు, లింగం, బట్టు సాగర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు కారం సినిమా డైరెక్టర్ పై కేసు నమోదు చేయాలి...!

### సిపిఐ (ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న



మరిపెడ,జనవరి 21,మేజర్ న్యూస్ (సూర్య):గుంటూరు కారం సినిమా డైరెక్టర్ పై కేసు నమోదు చేయాలని సిపిఐ (ఎం) మరిపెడ మండల కార్యదర్శి కామ్రేడ్ దుండి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు ఐ వి లెనిన్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి కార్మిక కర్షక కష్టజీవుల దిక్సూస్తులు విప్లవ వీరులు కామ్రేడ్ కారల్ మార్క్స్, లెనిన్ లు భూస్వామ్య పెట్టుబడిదారి విధానాలకు ప్రత్యామ్నాయంగా కార్మిక కష్టజీవుల రాజ్యం స్థాపన కోసం తన జీవితాలను త్యాగం చేసిన గొప్ప మహనీయులను గుంటూరు కారం సినిమాలో వారిని విలన్ గా చూపించడం దురుష్టకరమన్నారు.ఆ సినిమాలో నటించిన విలన్లకు కారల్ మార్క్స్, లెనిన్, పేర్లనుపెట్టి దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టులను అవమానించడమేనన్నారు. ప్రపంచ మేధావి కారం మార్క్స్‌తను చూపించిన అర్థశాస్త్రం ప్రపంచానికే దిక్సూచిలా నిలిచిందని, అలాంటి మేధావుల ఇమేజ్ తగ్గించడానికి సినీ ఇండస్ట్రీ రంగంలో ని కొంతమంది డైరెక్టర్లు ప్రపంచ పెట్టుబడుదారులతో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. ఈ సినిమాని సెన్సార్ బోర్డు పరిశీలించకుండా నిర్లక్ష్యం చేయడం దాని ఆయన తీవ్రంగా ఖండించారు. సెన్సార్ బోర్డు ఇప్పటికైనా గుర్తించి సవరించాలని,లేదా గుంటూరు కారం సినిమాని నిషేధించాలని డిమాండ్ చేశారు.లేనియెడల కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాలు మొదలయితాయని అవసరమైతే డైరెక్టర్ల ఇండ్లను ముట్టడిస్తామని వీరన్న హెచ్చరించారు.

# శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం

### హుస్నాబాద్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



ఎల్కతుర్తి ( మేజర్ న్యూస్ సూర్య) జనవరి 21: 500 ఏండ్ల పోరాటం, రామభక్తుల కన్నీళ్లు, అమూల్యమైన త్యాగాలు, శతాబ్దాల తపస్సు, ప్రతిజ్ఞ నిరీక్షణ ఫలితమే రామజన్మభూమిలో దివ్యమైన భవ్యమైన శ్రీ రామ మందిరం అయోధ్యలో శ్రీ రామలల్లా ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా,రేపు అనగా జనవరి 22 తేదీన గ్రామ గ్రామాన,గడప గడపకు రామజ్యోతులు వెలిగిద్దాం రామ భజన కీర్తనలు చేసి మర్యాదపురుషోత్తమ శ్రీరాముని కీర్తిని, వైభవాన్ని చాటాలని ప్రజలను కోరిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బి ఈ ( ఎం ఈ సి హెచ్) ఎల్ ఎల్ బి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి తెలిపారు

## భూక్య సంగుడు పార్థివదేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్




దేవరుప్పుల జనవరి 21 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని బోడబండ తండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య మల్లేష్ తండ్రి భూక్య సంగుడు (75) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా ఆదివారం ఉదయం వారి ఇంటికి వెళ్లి సంగుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి రెడ్డిరాజుల రమేష్ రామచంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య నాయకులు యకస్వామి బాలరాజు చిన్న వెంకన్న వెంకన్న మల్లయ్య అశోక్ ఐలయ్య రాజాలు ఐలయ్య సోమనర్సయ్య వెంకన్న రమేష్ మల్లయ్య యాకన్న నరసింహారెడ్డి సైదులు రాయుడు దాన్ మంగ్యా నాయక్ యూత్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ గ్రామ యూత్ అధ్యక్షుడు తోటకూరి సందీప్ శేఖర్ ప్రకాష్ శ్రీకాంత్ యాకస్వామి అశోక్ యకస్వామి మహేష్ రాజు మహేష్ మహేష్ బాబు ప్రవీణ్ ప్రవీణ్ నిఖిల్ సోషల్ మీడియా టౌన్ కో-ఆర్డినేటర్ ఎల్లప్ప పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువజ్యోతి యూత్ అసోసియేషన్ ఎన్నిక



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): యువ జ్యోతి యూత్ అసోసియేషన్ ను ఆదివారం ఎన్నుకున్నారు. మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలో యువ జ్యోతి యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చెరిపెల్లి రాజు, యూత్ అధ్యక్షులుగా గద్దల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా మాదాసి దేవేందర్, కార్యదర్శిగా వేల్పుల శ్రీకాంత్, సలహాదారులుగా జన్ను రమేష్, ప్రధాన కార్యదర్శిగా మాదాసి రమేష్, ముఖ్య సలహాదారులుగా గుర్రం స్వామి, ప్రచార కార్యదర్శిగా మహమ్మద్ ఫేరోజ్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## శతాధిక వృద్ధుడి మృతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): శతాధిక వృద్ధుడు మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన ఎనగందుల ఓదిరెడ్డి(110) సంవత్సరాల శతాధిక వృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య శాంతమ్మ, ఇద్దరు కుమారులు, కూతురు, ముగ్గురు మనుమలు, ముగ్గురు మనవరాళ్లు ఉన్నారు.

## యోగ శిక్షణ తరగతులు ప్రారంభం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం యోగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. స్థానిక యోగా గురువు ముల్క ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగ శిక్షణ తరగతులకు నర్సంపేటకు చెందిన సీనియర్ యోగా గురువు శిక్షకులు సదానందం బాపూజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇతని ఆధ్వర్యంలోనే 21 రోజులపాటు శిక్షణ తరగతులు ఉంటాయని యోగా గురువు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజలను మేల్కొల్పుతూ ఆరోగ్యవంతులుగా చేస్తూ మానసిక ప్రశాంతత ఏకాగ్రత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. ఆసక్తిగల ప్రతి ఒక్కరు ఈ ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం నాలుగున్నర గంటలక నుండి 7 గంటల వరకు తరగతులు కొనసాగుతాయన్నారు. శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జాగృతి పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, నను మాస కరుణాకర్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## కొమ్మిడి కాంతమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఎల్కతుర్తి (మేజర్ న్యూస్ సూర్య) జనవరి 21: ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఇటీవలే మరణించినటువంటి కోమ్మిడి కాంతమ్మ (80) వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కన్న కొడుకును కోల్పోయిన బాధ వృద్ధాప్యంలో ఏమి చేయలేని స్థితిలో ఆ ఇంట్లో ఆరు నెలలు తిరగకుండానే కొడుకు ,తల్లి ,మరణించగా ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా మేము ఉంటామని చేయూతనిచ్చారు అనంతరము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యంతో పాటు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మండలంలోని ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ..గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్. నాయకులు బుగ్గ కిషన్ బక్క రవి గ్రామ వార్డ్ మెంబర్ గోడిశాల వినయ్ గౌడ్ చల్లా మల్లికార్జున్ ఎల్కతుర్తి మండలం సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్ గోడిశాల ప్రదీప్ గౌడ్ కడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐని సన్మానించిన వర్తక సంఘం



మహాదేవపూర్, జనవరి 21. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన కే ప్రసాద్ ను మహాదేవపూర్ మండల వ్యాపార వర్తక సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమం లో సిరిపురం కృష్ణ,శ్రీను, వేణు, సాంబం,నయీమ్ లు పాల్గొన్నారు.

## పీచర సమ్మక్క సారలమ్మ ఛైర్మన్‌గా కొయ్యడ మహేందర్ ఎన్నిక



వేలేరు జనవరి 21సూర్య న్యూస్ : మండలంలోని పీచర గ్రామ శివారులోని సమ్మక్క సారలమ్మ జాతర మిని మేడారం కమిటీని ఆదివారం గ్రామ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ సామాజిక వర్గాల నుంచి 32 మంది డైరెక్టర్ల లో ఇద్దరినీ చైర్మన్ గా కొయ్యడ మహేందర్ , వైస్ చైర్మన్ శివరాత్రి రవి నీ ఎన్నుకోవడం జరిగిందని గ్రామ సర్పంచ్ రవీందర్ తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఎంపిటిసి సంపత్, ఛైర్మన్ మహేందర్ వైస్ ఛైర్మన్ రవి,చిలుకల గుట్ట ఛైర్మన్ ఇట్టబోయిన సారయ్య,గట్టమ్మ ఛైర్మన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



### గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

మహాదేవపూర్. జనవరి 21. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 40 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రత్యేక వాహనంలో పుష్పాలు వెదజల్లుతూ మేళతాలలతో ఊరేగింపుగా తరలివచ్చి పాఠశాలలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నతెలుగు ఉపాధ్యాయుడు సాంబమూర్తి మాట్లాడుతూ 40సంవత్సరాల తరువాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు,ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.తాను ఇదే పాఠశాలలో చదివి ఉపాధ్యాయునిగా వచ్చి విద్యాబోధనలు చెప్పడం పట్ల ఆనందపడ్డారు. పూర్వ విద్యార్థి దబాడా బాలాజీ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా చదువుకున్న విద్యార్జులందరము. పాఠశాల తరగతి గదులలో తాము చేసిన అల్లరి పనులు, ఆట స్థలాల్లో ఆడుకున్న ఆటలను స్మృతించుకున్నారు. అలాగే తమవంతుగా గురువులను గౌరవించి కృతాజ్ఞాభివందనములు తెలియజేసే బాధ్యత తమందరికి ఉందన్నారు,అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళన వేదికపై ఆశీనులైన,అంకమ్మ, సాంబమూర్తి. శంకరయ్య అంకన్న. సత్తన్న, రాజేశ్వర్ రావు,దామోదర్ రెడ్డి, అమీద్ ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమోంటో లు అందజేశారు.ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి గుజ్జెటి శ్రీనివాస్,పోత వెంకటస్వామి, కన్నె చంద్రయ్య, గుడాల శ్రీనివాస్, వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,విజయ్ కుమార్, డాక్టర్ హబీబ్, బాలాజీ ఆర్గనైజేషన్ చేశారు,తోపాటుపూర్వ విద్యార్థులు గురువులను పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హేమలత, సునీత, శ్రీలత, సుశీల, రాజమణి, లక్ష్మి, మసూద్, రాజేష్, అంజద్, మురళీదరస్వామి, రాజునాయక్, బీర్బల్,వడ్లకొండ రాజయ్య. వెంకట్ అడ్వాకెట్, బాలాజీ నాయక్, సూర్యనారాయణ. శ్రీరాములు. రాజబాపు,పాల్గొన్నారు.



# మొదటి తరం సీపీఐ నాయకుడు వేల్పుల అయిలుమల్లు మరణం సీపీఐకి తీరని లోటు

**అయిలుమల్లు మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళ్ళర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి**

ఎల్కతుర్తి (మేజర్ న్యూస్ సూర్య) జనవరి 21: భారత కమ్యూనిస్టు పార్టీ.సీపీఐ మొదటి తరం నాయకుడు హుజురాబాద్ పాత తాలుకాలో సీపీఐ పార్టీని విస్తరింపచేసిన సీపీఐ సీనియర్ నాయకుడు వేల్పుల అయిలుమల్లు (82) మరణం సీపీఐకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో సిపిఐ నాయకుడు మరణించగా ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో మొట్టమొదటిసారి సీపీఐ పార్టీని గ్రామ ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తుల్లో అయిలుమల్లు ప్రధాన పాత్ర పోషించారని,గత 40 సంవత్సరాల క్రితం బావుపేటలో సీపీఐ గ్రామ శాఖను ఏర్పాటు చేసి ప్రథమ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారని,అయిలుమల్లు ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించాడని,నాడు హుజురాబాద్ పాత తాలూకా ప్రాంతంలో సీపీఐ పార్టీని అనేక గ్రామాలకు విస్తరింప చేయడానికి అయిలుమల్లు ఎంతో కృషి చేసాడని,ఆయన చేసిన కృషి వల్లనే హుజురాబాద్ ప్రాంతంలో సీపీఐ నేటికీ ఉందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించినా ధర్నాలకు, రాస్తారోకోలకు ,ముట్టడిలకు, పికెటింగ్ లకు పిలుపునిస్తే అక్కడికి మొక్కవోని ధైర్యంతో,ఎంతో నిబద్దతతో ఎర్ర చొక్కా ధరించి క్రమశిక్షణ తో కార్యక్రమాల్లో పాల్గొనేవాడని, నిరంతరం కార్మిక, కర్షక, ప్రజలకు అండగా నిలిచేది కమ్యూనిస్టు పార్టీ అని తన ప్రగాఢ విశ్వాసంతో తనకు ఊహ తెలిసినప్పటి నుండి నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండాను చేతపట్టి తుది శ్వాస విడిచే వరకు సీపీఐ లోనే కొనసాగిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు



అయిలుమల్లు అని, ఆయన ఆశయాలను,లక్ష్యాలను నెరవేర్చాల్సిన బాధ్యత నేటి తరం సీపీఐ నాయకత్వంపై ఎంతైనా ఉందని, ఆయన మరణం సీపీఐ కి తీరని లోటని,వారి మృతి పట్ల సంతాపం తెలుపుతూ, ఆయన కుటుంబానికి సీపీఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వెంకటస్వామి తెలిపారు. అంత్యక్రియ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సబ్బు సారయ్య,బందెల రామచంద్రం,వజ్రమ్మ,సీపీఐ హనుమకొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్రి శ్రీనివాస్, సీపీఐ నాయకులు చిరంజీవి,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట లోకసభ రేసులో ఎట్టి వెంకన్న టికెట్ ?



## ఎంపీ టికెట్ ఇవ్వాలంటూ కర్ణాటక డిప్యూటీ సీఎం

## తెలంగాణ ఎన్నికల ఇంచార్జ్ మాజీ డీకే శివకుమార్ మంత్రులను కలిసిన వెంకన్న

## ఢిల్లీలో ముఖ్య నాయకులను కలిసిన వెంకన్న

## మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు ఎట్టి వెంకన్న వైపే

గూడూరు జనవరి 21 (సూర్య మేజర్ న్యూస్ ): లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రవ్యాప్తంగా ఎంపీ టికెట్ కోసం పలువురు ఆశావాహులు ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టారు. మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు డి ఈ ఎట్టి వెంకన్న వైపే చూస్తున్నారని సర్వేలో ఎక్కువ చెబుతున్నారు ఇందులో భాగంగా మానుకోట ఎంపీ సీటును గత కొన్ని దశాబ్దాల నుండి ఎస్టీ తెగకు చెందిన వారిని పెట్టుతుండడంతో ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ఎంపీ రేసులో నిలబడతానని డి ఈ ఎట్టి వెంకన్న చెప్తున్నారు. వివరాలు కి వెళ్తే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మర్రి మిట్ట గ్రామానికి చెందిన ఎట్టి వెంకన్న ఎస్టి కోయ వర్గానికి చెందిన వాడు. ఈయన 1972 సంవత్సరంలో మర్రిమిట్ట గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించాడు. అయితే 1994 లో అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగంలో చేరిన ఆయన సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అంచలంచలుగా ఎదగడం జరిగింది. ప్రస్తుతం టీఎస్ ఎన్పీడీసీఎల్ సంగారెడ్డి ఏరియాలో డివిజనల్ ఇంజనీర్ గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఆదివాసీల పిల్లల చదువుల కోసం ఆయన శ్రమిస్తున్నారు ఆదివాసి విద్యార్థులు ఉన్నత విద్య అందాలని తనవంతుగా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటున్నారు. అంతేకాకుండా ఆదివాసి ఉద్యోగుల సమస్యలపై కూడా పోరాటం చేస్తుండగా సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా తన వంతు బాధితులకు సమర్థవంతంగా సహకారాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో 2021 నుంచి సామాజిక న్యాయవేదిక ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నారు అయితే మహబూబాబాద్ లో ఎక్కువ శాతం ఎస్టీ కోయా లంబాడ చెందినవారు ఉండడంతో ఎట్టి వెంకన్నను ఎంపీగా కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తే తప్పకుండా గెలుపు సాధ్య పడుతుందని చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఉన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి తనకు ఎంపీ సీటును ఇవ్వాలని కోరడం జరిగింది సుమారు 14 లక్షల పైగా ఓటు బ్యాంకు లో సుమారు సగం శాతం ఆదివాసి తెగలకే ఓటు బ్యాంకు ఉందని మెజార్టీ ఆదివాసి సంఘాలు తనకు మద్దతు తెలుపుతారని వారి ద్వారా కంపల్సరీ నేను గెలుస్తానని మంత్రికి తెలిపినట్లు సమాచారం ఈ విషయంపై కేంద్రం పార్టీ పెద్దలు వెంకన్న పేరును సీరియస్ గా ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

### ఆదివాసి సంఘాలు ఎట్టి వెంకన్నకు మద్దతు

మానుకోట పార్లమెంటు పరిధిలో మహబూబాబాద్. డోర్నకల్. ఇల్లందు,



భద్రాచలం. పినపాక. ములుగు .నర్సంపేట అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. భద్రాచలం .ఇల్లందు. పినపాక . మహబూబాద్ నర్సంపేట ములుగు నియోజకవర్గాలలో ఆదివాసుల జనాభా 7 లక్షల జనాభా ఉన్నట్టు తెలుస్తుంది. గత 15 ఏళ్లుగా అంటే 2009 నుండి గత ఎన్నికల వరకు లంబాడి సామాజిక వర్గానికి చెందిన వారికే టికెట్ ఇస్తున్నారని ఈసారి ఆదివాసులకే ఇవ్వాలని ఈ మధ్యకాలంలో బెంగళూరులో కర్ణాటక డిప్యూటీ సీఎం తెలంగాణ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డీకే శివకుమార్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మంత్రి సీతక్క. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య. మాజీ ఎమ్మెల్యే పోడెం వీరయ్య. పినపాక పాయం వెంకటేశ్వర్లు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి ఎట్టి వెంకన్నకు మానుకోట ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరినట్టు సమాచారం. మహబూబాద్ పార్లమెంటు పరిధిలో మొత్తం 14 లక్షల పైగా ఓట్లు ఉంటే అందులో సగం ఓట్లు బ్యాంకు ఉన్న ఆదివాసులు వారియే ఎక్కువ ఉన్నట్టు తెలిపారు. మెజార్టీ ఆదివాసి సంఘాలు తుడుం దెబ్బ ఆదివాసి సంక్షేమ సంఘం ఆదివాసి విద్యార్థి సంఘం ఉద్యోగ సంఘాలు మద్దతు తమకే ఉందని కూడా డి ఈ ఎట్టి వెంకన్న వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ పెద్దలు డి వెంకన్నను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీరియస్ గా పరిశీల చేస్తున్నట్టు తెలిసింది.



# అంతరించిపోతున్న ప్రాచీన కళలు

## జీవం పోయడానికి ఆరాటపడుతున్న కళాకారులు

## సాధనాసురుల విన్యాసాలు అద్భుతం

## సాధనసురులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

## మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు

ఆత్మకూర్: జనవరి 21, (సూర్య న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా గ్రామాల్లో అంతరించిపోతున్న ప్రాచీన కలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆత్మకూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో ఆత్మకూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సాధన సూరులు వివిధ విన్యాసాలతో గ్రామస్తులను అల్లరించారు. చింతకింది శంకర్, సమ్మయ్య, గజ్జి వెంకటేశ్వర్లు, చింతకింది శోభన్లు చేసిన విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నా





యి. మాయలు మంత్రాలు కనికట్టులు లేవని సాధన ద్వారానే సాధ్యమని చింతకింది శంకర్ తెలిపారు రాళ్లతో దేవుళ్ళ తయారీ, జొన్నకట్టెల పైన వ్యక్తి ఊరేగింపు, తలపై మంటతో పూరీలు కలవడం వంటి విన్యాసాలతో ప్రజలను మై మారిపించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సాధన సురులు తెలంగాణ గ్రామాల్లో పద్మశాలీలను ఏకం చేస్తూ ఐదేళ్లకొకసారి వివిధ విన్యాసాలు చేస్తారని, నేటి డిజిటల్ యుగంలో ప్రాచీన కళలకు నేటి యువత మక్కువ చూపడం లేదని దీంతో కళలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ప్రభుత్వాలు ప్రాచీన కళ అయినటువంటి సాధనాసూరుల విన్యాసాలను ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా సాధన సూరులను ప్రోత్సహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి యూత్ అధ్యక్షులు మార్త రంజిత్, కుల పెద్దలు చిందం నరేందర్, వెంగళ దాస్ వెంకటనర్సు, పాపని రవీందర్, వడ్డేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుల కుటుం బాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శిం చారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు లచ్చి నాయక్ తండకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్య రాంసింగ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల మరణించగా ఆదివారం దశ దిన కార్యక్రమనికి హాజరై రాంసింగ్ కుమారుడు వీరన్న నాయక్ ని పరామర్శించారు. అలాగే అదే తండాకు చెందిన ఇటీవల మరణించిన భూక్య సాలమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులైన దస్రు, దేవ్ సింగ్, వీరు, బాలు, సురేష్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీశ్‌రావు వ్యాఖ్యలు బాధ్యత రహిత్యం

ఎన్నికలలో ఓడినా బీఆర్ఎస్ నాయకులకు
అహంభావం, నియంతృత్వ పోకడలు తగ్గలేదు

ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన ప్రభుత్వాన్ని
దించేయాలని చూస్తున్న బీఆర్ఎస్

కరెంట్ బిల్లులు సోనియాకు పంపాలనడం సరి కాదు

పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ ఒకటి,
రెండు స్థానాలకే పరిమితం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే
కూనంనేని సాంబశివరావు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 21 , మేజర్ న్యూస్: కేటీఆర్, హరీష్ రావు వ్యాఖ్యలు బాధ్యత రహిత్య మని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండ లోని హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక వైపు రాష్ట్రంలో రోజు కో శాఖ నుండి శ్వేత పత్రం బయటికి వస్తుంటే అబద్దాలు, వంచనతో ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన ప్రభుత్వాన్ని ఎలా దించేయాలని చూస్తున్నారని విమర్శించారు. కరెంట్ బిల్లులు కట్ట వద్దని సోనియాకు పంపాలని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 46 రోజులే కావస్తున్నదని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు వంద రోజుల వరకు వేచి చూడలేరా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ఇచ్చిన దళితునికే ముఖ్యమంత్రి , దళితులకు మూడు ఎకరాల భూమి, కేజి టూ పీజి విద్య , డబుల్ బెడ్రూమ్, దళిత బంధు, నిరుద్యోగ భృతి లాం టి హామీలు నెరవేర్చారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం , సీతారామ ప్రా జెక్టులో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఎన్నికలలో ఓడినాబీఆర్ఎస్ నాయకుల అహంభావం, నియంతృత్వ పోకడలు తగ్గలేదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నుండి కొందరిని లాక్కొని ప్రజా తీర్పును అ గౌరవ పరచాలని చూస్తున్నదని అది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించడమే నని అన్నారు. ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికలలోనూ కార్మికులు ఓట్లను గంప గుత్తగా ఏఐటీయూసికే వేశారని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ కు రాష్ట్రంలో ఒకటి , రెండు స్థానాల కంటే ఎక్కువ సీట్లు రావని అన్నారు. సింగరేణి తో పాటు ఆర్టిసి , బ్యాం కులు, అంగన్ వాడీ, మెడికల్ తదితర అన్ని రంగాలలో ఎర్రజెండా అభిమానులే ఉన్నారని తెలిపారు. ప్రజల తరుపున ప్రశ్నించాలంటే చట్ట సభల్లో కమ్యూనిస్టులు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

**ఒక పార్లమెంట్ స్థానాన్ని కోరుతున్నాం**

పార్లమెంట్ ఎన్నికలలోనూ కాంగ్రెస్ స్నేహ ధర్మాన్ని పాటిస్తుందని భావిస్తున్నామని రాష్ట్రంలోని ఒక పార్లమెంట్ స్థానాన్ని తాము కోరుతు న్నామని కూనంనేని సాంబశివరావు తెలిపారు. తాము కోరుతున్న ఐదు స్థానాలలో వరంగల్ పార్లమెంట్ స్థానం కూడా ఉందని అందుకే ఇక్కడే తొలి సమావేశాన్ని నిర్వహించి సిపిఐ పార్లమెంట్ కమిటీని వేసుకుం టున్నామని తెలిపారు. కమ్యూనిస్టులు కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ , బీజేపిలది దొంగాట అని రేపు తెలంగాణ లో బీఆర్ఎస్ ఒకటి, రెండు ఎంపిలు గెలిస్తే ఇండియా కూటమికి మద్దతు తెలుపుతారా చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపి ది రామజపం కాదని మోడీ జపం అని అన్నారు. ప్రజల్లో హిందూత్వ సెంటిమెంట్ రెచ్చగొట్టి తిరిగి అధికారంలోకి రావాలని చూస్తున్నారని తెలిపారు. బిజేపి రాముని పేరుతో ఓట్లు కొల్లగొ ట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిహెచ్ రాజిరెడ్డి, విజయసారధి, కర్రె బిక్షపతి, మేకల రవి, రాజ్ కుమార్, పంజాల రమేష్, మంద సదాలక్ష్మి, మారుపాక అనిల్, అదరి శ్రీనివాస్, వలీ ఉల్లా ఖాద్రి, షేక్ బాష్మియా , తోట బిక్షపతి , ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ భక్తిని చాటుకున్న ముస్లీం మతస్థులైన రబ్బానీ సన్స్



ఇలియాస్,ఇంతియాజ్,రియాజ్
శ్రీరాముడి ఊరేగింపుకై పల్లకిని పూజారి
కృష్ణమాచార్యులుకి అందజేత

ఇనుగుర్తి జనవరి 21 మేజర్ న్యూస్ ( సూర్య): అయోధ్య లో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ అర్చకులు టి.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఇనుగుర్తి గ్రామం లోని పలు వీధుల్లో శ్రీరాముడి ఊరేగింపు కలదు.ఆ సమయంలో శ్రీరాముడి ఊరేగింపుకు ఉపయోగించనున్న పల్లకిని ఇనుగుర్తి గ్రామానికి చెందిన రబ్బానీ(లేట్)కుమారులైన ఇలియాస్,ఇంతియాజ్, రియాజ్ లు తమ స్వంత ఖర్చులతో తయారు చేపించి పూజారి కృష్ణమాచార్యులు కి అందజేశారు.ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ పల్లకి ని మేము అందజేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని తెలిపారు.అందజేసిన రబ్బానీ కుటుంబాన్ని పూజారి కృష్ణమాచార్యులు తో పాటు గ్రామ పెద్దలు,గ్రామస్థులు అభినందిస్తూ మతాల కంటే మానవత్వం గొప్పదని అభివర్ణించారు..ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణమాచార్యులు, ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు, పోతుల సంజీవరెడ్డి , నవనందుల శ్రీనివాస్ , బాలాజీ ,ఇలియాస్ పదవతరగతి మిత్రులు ,పొన్నం కవిత ,జడల యాకేష్ ,శ్రీరామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతూన్నారు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మర్నేని వెంకటేశ్వర్ రావు



పర్వతగిరి.జనవరి21(మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాత్రం ప్రజలు ఆరు నెలల్లో ప్రభుత్వం పై తిరుగబడుతారని మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మర్నేని వెంకటేశ్వర్ రావు వర్ధన్నపేట మండల కేంద్రము లో విలేఖర్లతో మాట్లాడుతూ 10 ఏళ్లలో అధికారములోఉండి కూడా ప్రజలను పట్టించుకోకుండా ప్రజల చేతుల్లో చిత్తుగా ఓడిపోయిన బిఆర్ఎస్ నాయకులు అధికారం లేకపోయే సరికి,మతి భ్రమించినట్లు,మాట్లాడుతున్నారు.17 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే రాబందుల్లా రాష్ట్రాన్నిదోచుకున్నారు,బిఆర్ఎస్ నాయకులు గజ దొంగల ముఠా కదా? గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా రాజ్యాంగ నిధులను కొల్ల గొట్టి ఖజానాను ఖాలీ చేస్తే వారి అవినీతి బాగోతాలు ఎక్కడ బయట పడుతాయో అనే భయముతో ఈ గజ దొంగల ముఠా నాయకుడు కేటీఆర్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు .దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా ? రానున్న రోజుల్లో ప్రజలు ఎవరిపై తిరుగబడుతారో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తేలిపోతుంది గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటిలతో పాటు మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలను అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతుంటే ఓర్వలేని కేటీఆర్ అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారు.తెలంగాణ ఆత్మ గౌర వాన్ని,మి కుటుంబ స్వార్థ ప్రయోజనాల కోసం ఢిల్లీ వీదిలో తాకట్టు పెట్టిన మీరు,కాంగ్రెస్, బిజేపి ఒక్కటేనని మాట్లాడటం మీ రాజకీయ అఘ్యానానికి నిదర్శనం మీరు 10 ఏళ్లలో సరైనపెట్టుబడులు,తెలేకపోయారు,అని దావోసులో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దాదాపు 40 వేలకోట్లుపెట్టుబడులను,తెలంగాణకు తీసుకొస్తున్నారు ఇది చూసి ఓర్వలేని కేటీఆర్ చౌకబారు మాటలు మాట్లాడుతున్నారు బిఆర్ఎస్ గజ దొంగల ముఠాలు,అవినీతి బాగోతాలు బయట పడగానే ప్రజలు మిమ్ములను రాళ్లతో కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అని పేర్కొన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను

# వేగవంతం చేయాలి



### అధికారులను ఆదేశించిన

### జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

జనగామప్రతినిధి జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య : రాబోయే శాసన మండలి ,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాపై జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, పట్టణం లోనీ గీతా నగర్ లో ఉన్న ఏబీవీ ఉన్నత పాఠశాలలో, వడ్లకొండ ఉన్నత పాఠశాలలో ఫారం-6కు సంబంధించి కొత్త ఓట్ల నమోదు ప్రక్రియపై ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లకు సూచనలు చేశారు. ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నకిలీ ఓటర్లను గుర్తించి జాబితా నుంచి తొలగించాలన్నారు. అలాగే ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళి కృష్ణ, తహసీల్దార్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఓటరు జాబితా కోసం

## స్పెషల్ డ్రైవ్ ను ఉపయోగించుకోవాలి

### -ఓటర్లకు విజ్ఞప్తి చేసిన

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కురవి ,జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కురవి డోర్నకల్ మండలాల్లో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరింపుల కొరకు ఈ నెల 21,22 తేదీలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓ.లకు సవరించిన దరఖాస్తు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ అ్వత్ కుమార్, డోర్నకల్ ఆర్డీవోలు, తహసీల్దార్ లతో కలిసి మహబూబాబాద్ మండలంలోని బేతోల్, మల్యాల, చౌక్ల తండా గ్రామలలోను, కురవి మండలం కురవి, తాళ్ల సంకీస గ్రామాలలో సందర్శించి బి.ఎల్.ఓ.ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదు, సవరణకు అవసరమైన 6, 7, 8 ఫామ్స్ బూత్ స్థాయి అధికారుల వద్ద లభిస్తాయన్నారు. ఆన్లైన్ ద్వారా యాప్ లో నమోదు, పెండింగ్ లిస్ట్ లను పరిశీలిస్తూ...వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2024 జనవరి 1వతేది నాటికి18 సంవత్సరాలు నిండిన వారికి ఓటుహక్కు కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.సాధ్యమైనంత వేగవంతంగా పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తూ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూ బాబాద్, డోర్నకల్ ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, మహబూబాబాద్, కురవి తహసీల్దార్ లు భగవాన్ రెడ్డి, సునీల్ రెడ్డి, తో పాటు నరేష్ తహసీల్దార్, బి.ఎల్.ఓ. లు తదితరులు ఉన్నారు.



## ప్రతి ఇంటి పై కాషాయ జండా ఎగుర వేయాలి

### బిజేపి జిల్లా కార్యదర్శి యర్రం రామన్న

పరకాల, జనవరి 21: ప్రతి ఇంటి పై కాషాయ జెండా ఎగుర వేయాలని బిజే పి జిల్లా కార్యదర్శి య ర్రం రామన్న పి లుపు నిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు పరకాల పట్ట ణంలోని హిందూ కుటుంబాలకు యర్రం రామన్న సహకారంతో శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి కి కాషాయ జెండా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజ యచంద్రరెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్లు హాజరైన్నారు. ఈ సందర్భంగా ఎర్రం రామన్న మాట్లాడారు. కార్యక్రమంలో బిజేపి పట్టణ, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో కాంగ్రెస్

## సీనియర్ నాయకుడు మృతి

### గత రెండేళ్ల క్రితం మృతుడి భార్య మరణం

### అనాధగా మారిన చిన్నారి స్పందన



మలహర్ రావు, జనవరి 21 మేజర్ న్యూస్, (సూర్య): తాడిచేర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బిర్నేని రాజయ్య అలియా స్ హరిజన రాజయ్య వయస్సు 45 గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్ళగా రుద్రారంలో గ్రామం లో వ్యవసాయ భూమి ఉండటంతో, పొలం పనుల నిమిత్తం రుద్రారం గ్రామానికి వెళుతున్న రాజయ్య తన కూతురు స్పందన వయస్సు 14 తాడిచర్ల ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న స్పందననుపాఠశాల లో దింపి రుద్రారం గ్రామానికి వెళ్లి పొలానికి వెళ్లి ఒడ్డు చెక్కుతున్న క్రమం లో మధ్యాహ్నం వేల దాదాపు ఒంటిగంట ప్రాంతంలో గుండెపోటుకు గురై మృతి చెందాడు పక్క పోలం లో నాటు వేస్తున్న మహిళల లను ఆరా తీయగా అతను ఏంటి క్రింద పడి ఉన్నాడు లేవడం లేదు అని వచ్చి గమనించగా, మరణించి ఉండడం తొ మృతుని బంధువులకు సమాచారం అందించారని మృతుని బంధువులు తెలిపారు. దాదాపు రెండు ఏళ్ల క్రితం మృతుని భార్య మరణించగా స్పందన తండ్రి రాజయ్య శనివారం మరణించడం తో చిన్నారి స్పందన అనాధగా మారింది. మృతుడు రాజయ్య మాజి స్పీకర్ శ్రీపాద రావు కాలం నుండి కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తూ వచ్చారు. తండ్రి మరణం తొ చిన్నారి స్పందన మారింది ఇక ఆమెకు దేవుడే దిక్కు.

## ప్రపంచ చరిత్రనే మార్చిన నవసమాజ నిర్మాత లెనిన్

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి




కురవి, జనవరి 21 ,మేజర్ న్యూస్ (సూర్య): ఒక మనిషిని మరొక మనిషి ఒక జాతిని మరుగజాతి పీడించడానికి వీలులేని నవ సమాజాన్ని నిర్మించిన చారిత్రాత్మక వైతాళికుడు లెనిన్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రం సిపిఐ కార్యాలయంలో వి ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటి కార్మిక, కర్షక రాజ్య నిర్మాణం చేసి నూతన జీవన విధానాన్ని ప్రజల కందిస్తూ మొదటి రోజునే భూమి శాసనాన్ని ఏర్పాటు చేసే దున్నేవారికి భూమిని పంచే కార్యక్రమాన్ని మొదలుపెట్టి విద్య ,వైద్యం, ఆరోగ్యం ప్రధాన కర్తవ్యాలుగా ఎంచుకొని నవ సమాజాన్ని నెలకొల్పి ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిన లెనిన్ జీవితం సకల మానవాళికి మార్గ దర్శకమని అన్నారు. ప్రపంచంలో మొట్టమొదట దోపిడీ పీడనలేని సహజ వనరుల వనరుల పంపిణీ ప్రజలందరికీ సమానంగా అందేటట్టుగా ఆచరించి చూపెట్టి అనేక దేశాలలో కమ్యూనిస్టు పరిపాల న రూపొందే విధంగా మార్గదర్శకం వహించిన మహానేత లెనిన్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, దూది కట్ల సారయ్య, కొనతం సత్యం బొల్లం ఉప్పలయ్య, నిలుగొండ నాగేశ్వరరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ముందస్తు మొక్కులు



## భక్తులతో నిండిన అమ్మవారి గద్దెలు
## అసౌకర్యాలతో భక్తులు ఇబ్బందులు
## వాహనాల ట్రాఫిక్ జామ్

తాడ్వాయి జనవరి 21మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. అమ్మవార్లకు పసుపు కుంకుమ సీరె,సారె,పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. భక్తులతో అమ్మవారి గద్దెలు కిటకిటలాడాయి. మేడారం పూర్తిగా జన సముద్రంగా మారింది.జంపన్న వాగులో పూర్తిస్థాయిలో భక్తులకు స్నానాలు ఆచరించేందుకు బ్యాటరీ టాప్స్ సమర్చకపోవడంతో జంపన్న వాగులోనే ఎంతమంది భక్తులు స్నానాలు ఆచరించారు.అలాగే బట్టలు మార్చుకునేందుకు ఇబ్బందిలకు గురయ్యారు. త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భక్తులుకోరుతున్నారు. ప్రైవేటు వాహనాలలో భక్తులు రాకతో కొత్తూరు, ఊరటం,చిలకలగుట్ట ఆర్టీసీ బస్టాండ్



పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి.రోడ్లపై వాహనాల ట్రాఫిక్ జామ్ జరిగింది. పసర సీఐ శంకర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా కంట్రోల్ చేశారు.







## శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించిన బిజేపి నేతలు

పరకాల, జనవరి 21, సూర్య న్యూస్: అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆదివారం బిజేపి నేతలు పరకాల పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో బిజేపి నాయ కులు స్వచ్ఛ తీర్థ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పరిసరాలను ఊడ్చి తమ చేతులతో చెత్త ను ఎత్తి వేశారు. నీటితో ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్, ఆర్పి జయంత్లాల్, ఎర్రం రామన్న, మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, దుబాసి వెం కటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



పర్వతగిరి, జనవరి 21, సూర్య న్యూస్: చింత నెక్కొండ గ్రామంలో లయన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో కుడికల మల్లేశం మెమోరి యల్ ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షతన క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన రాయల్ కింగ్స్కు ఆదివారం ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కుడికల శ్రీనివాస్ మొదటి బహుమతి అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్వతగిరి తహశీల్దార్ వెంకట్ స్వామి, ఎస్సై వీరభద్రరావులు హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దిలీప్ రాజ్ , గ్రామ సర్పంచ్ గటిక సుష్మ మహేష్, ఉప సర్పంచ్ దర్నోజ్ దేవేందర్, ఎంపిటిసి 2 ముద్రబోయిన సుభాషిణి, గటిక మల్లయ్య, లయన్ స్టార్ యూత్ కమిటీ అర్గనైజర్ మామిండ్ల రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పూజ సామాగ్రి పంపిణీ చేసిన శివ సాయి ట్రేడర్స్ యాజమాన్యం



పరకాల, జనవరి 21: శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు(సోమవారం) అయోధ్యలో నిర్మించబోయే బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరకాలలో శివసాయి ట్రేడర్స్ యాజమాన్యం 251 మంది పూజ సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివసాయి ట్రేడర్స్ యాజమాన్యం రేపాల చంద్రశేఖర్, చిటికేసి కృష్ణమూర్తి, ఎక్కటి రమేష్, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆపిసర్స్,ఏటూరునాగారం, వెంకటాపురం డివిజన్ కమిటీ ఎన్నిక



ఏటూరునాగారం, జనవరి 21 సూర్య మేజర్ న్యూస్: ఏటూరు నాగారం, వెంకటాపురం డివిజన్ జూనియర్, ఫారెస్ట్ ఆపిసర్స్ అసోసియేషన్ 19 వ టర్మ్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు గా పి. నరేందర్ ,సెక్రెటరీ గా,ఐ రాజేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా,ఏ.రంజిత్ నాయక్,వైస్ ప్రెసిడెంట్ గా,సిహెచ్ లలిత కుమారి,జాయింట్ సెక్రటరీ గా,పి.శేషుకుమార్, కోశాధికారి గా,ఎం. రూప్ సింగ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అని డిఆర్వో నరేందర్ తెలిపారు.